విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శనివారం 25 జనవరి 2025 8 పేజీలు



ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి కృషి

కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, అధికారులు సమిష్టిగా పని చేసి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ షణ్మోహన్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ పట్టణం ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జీజీహెచ్ అభివృద్ధి కమిటీకి నూతనంగా నియమితులైన సభ్యులు, వివిధ విభాగాల వైద్య అధికారులు హాజరయ్యారు. మెడికల్ ఎక్యుప్మెంట్, సివిల్ వర్క్, అంతర్గత రహదారుల నిర్మాణం, కొత్త వాటర్ ట్యాంకు నిర్మాణం, పార్కింగ్ ప్రదేశం, స్ట్రక్చర్స్, ర్యాలీలు, ఎన్టీఆర్ ఆరోగ్య సేవలు ద్వారా అందిస్తున్న వైద్య సేవల వివరాలు, ఎంఆర్ఐ స్కానింగ్‌కు ఫిలిమ్స్, ఫైర్ సేఫ్టీ ఎక్యుప్మెంట్, మున్సిపల్ వాటర్ పైప్ లైన్లు వంటి ప్రధానాంశాలకు ఈ సమావేశంలో కమిటీ చర్చించింది. కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివిధ వార్డుల్లో పనిచేస్తున్న వైద్యులు ఇతర సిబ్బంది హాజరు, ఓపి, మందులు ఇచ్చే కౌంటర్ల దగ్గర రద్దీ లేకుండా చూడటం, వార్డుల్లో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జీజీహెచ్‌లోని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వానికి నివేదిక పంపించడంతోపాటు వివిధ సంస్థల సామాజిక బాధ్యత కింద, నిధులు సమకూర్చుకొని జీజీహెచ్ అభివృద్ధికి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. నూతనంగా నియమితులైన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, అధికారులు సమిష్టిగా పనిచేసి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, విశాఖపట్నం జిల్లాల ▶మిగతా 2లో..

వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలి

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో వ్యవసాయ పనులు లేనందున వ్యవసాయ కూలీలు పట్టణాలకు వలసలు పోతున్నారని దీన్ని వెంటనే నివారించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కాకినాడలో స్థానిక జిల్లా కలెక్టరుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి ▶మిగతా 2లో..

కూలిన విమానాశ్రయ టెర్మినల్

- ఏడాదిన్నర క్రితం నిర్మాణ పనులు
- ఇద్దరు కూలీలకు గాయాలు

విశాలాంధ్ర - రాజానగరం, సీతానగరం : అంతర్జాతీయ స్థాయిలో నిర్మాణం చేపట్టాలని నిర్మిస్తున్న మధురపూడి విమానాశ్రయం టెర్మినల్లో కొంతభాగం శుక్రవారం ఒక్కసారిగా కుప్పకూలింది. తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ మండలంలోని మధురపూడి విమానాశ్రయంలో పాత టెర్మినల్ భవనాన్ని అనుకొని సుమారు ఏడాదిన్నర క్రితం దాదాపు మూడు వందల కోట్లతో అంతర్జాతీయ స్థాయిలో అన్ని వసతులతో నిర్మాణం ▶మిగతా 2లో..

వాహనాలను నిర్లక్ష్యంగా నడపొద్దు

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: వాహన చోదకులు నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలతో కుటుంబాలకు తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నారని, రహదారుల భద్రతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం బి.వి.రాజు కళాశాల ఆడిటోరియంలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రహదారుల భద్రత అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ అంచనాల ప్రకారం ప్రతి రెండు కుటుంబాల్లో ఒక కుటుంబంలోని ఒకరు ప్రమాదాలకు గురి కావడంతో కుటుంబ సభ్యులు, ఆప్తులు, మిత్రులకు తీవ్ర బాధను కలుగ చేస్తున్నారన్నారు. ఎంతో మంది గొప్ప వ్యక్తులు రోడ్డు ప్రమాదాలు కారణంగా చనిపోయారని వారి పేర్లను ఉదహరించి ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లాలో 2023-24 సంవత్సరంలో 194 మంది ప్రమాదాలు కారణంగా చనిపోయారని, సుమారు 500 మంది ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 11 వేలమంది చనిపోగా, 56 వేల మంది ప్రమాదాలకు గురయ్యారన్నారు. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ వాహనాలను నడిపే వారిని గుర్తించి వారి ఫోను డిపాజిట్ చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని డిటిఓకి సూచించారు. జిల్లా రవాణా అధికారి టి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు తగ్గాయని, ప్రమాదాల కారణంగా మరణాలు, క్షతగాత్రులు పెరిగారని తెలిపారు. హెల్మెట్ ధరించడం కారణంగా 60 నుండి 70 శాతం మరణాలను నిరోధించవచ్చన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం కారణంగా మెదడుకు సంకేతాలు ఆలస్యంగా వెళ్ళటంతో ప్రమాదాలు జరుగుతాయన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి వాహన లైసెన్సును జారీ ▶మిగతా 2లో..

పశుపోషకులకు ప్రాధాన్యత

విశాలాంధ్ర - కే గంగవరం : రాష్ట్ర ప్రభుత్వం పశుపోషకులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందిస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి కే గంగవరం మండలం సత్యవాడ గ్రామంలో పర్యటించి పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య వైద్య శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశుపోషకులకు అత్యధిక ప్రాధాన్యత నిస్తూ తగిన నిధులు కేటాయిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందిస్తోందన్నారు. పశువుల ఆరోగ్యానికి, ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి, పశుపోషణ ఖర్చులు తగ్గించడానికి, పశుసంవర్ధక సేవలను పశు పోషకులకు మరింత చేరువ చేయడానికి జనవరి 31 వరకు అన్ని గ్రామాల్లో పశుఆరోగ్య శిబిరాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పశుపోషకు లందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధి చెంది పాల ఉత్పత్తి ఎక్కువగా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ▶మిగతా 2లో..

బాలికలు అన్నింటా రాణించాలి

- ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం
- మహిళల బైక్ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే బడేటి

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: బాలికలకు సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా భరోసానివ్వాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. స్థానిక సెయింట్ థెరిస్సా మహిళా కళాశాలలో జిల్లా మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ▶మిగతా 2లో..

ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

విశాలాంధ్ర- ఉండి : మండల పరిధిలోని పాములపర్రు, కోలమూరు ఎంపీపీ, జడ్పీహెచ్ పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి సూపర్వైజర్ మేరీ ఆధ్వర్యంలో శు

క్రవారం ఘనంగా నిర్వహించారు. ఆడపిల్లను పుట్టనిద్దాం, ఆడపిల్లకు భద్రత నిద్దాం, ఆడపిల్లలకు స్వేచ్ఛనిద్దాం అని పెద్ద ఎత్తున నినదించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మేరీ మాట్లాడుతూ బాలికలు జగత్ కి మూలం అన్నారు. బాలికలు లేనిదే జననం లేదన్నారు. ప్రతి బాలికను గౌరవించవలసిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు. బాలికలు, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్ మంగిన వెంకటలక్ష్మి, బుద్దన నాగమణి, బద్దాని జ్యోతి, బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో గణతంత్ర వేడుకలకు పెంటపాడు విద్యార్థిని

విశాలాంధ్ర-పెంటపాడు : మండలంలోని పెంటపాడు గ్రామానికి చెందిన కశిరెడ్డి కావ్యశ్రీ ఢిల్లీలోని గణతంత్ర వేడుకలకు ఎంపిక కావడం పట్ల ఎన్ఎంసి చైర్మన్ కళింగ లక్ష్మణరావు వర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఈ నెల 26వతేదీన జరిగే 76 వ గణతంత్ర వేడుకలకు ఏటి కొప్పాక బొమ్మల ఆంధ్ర ప్రదేశ్ శకటాన్ని ప్రదర్శించనున్నారు. ఈ శకటం ముందు నృత్య ప్రదర్శనకు అంబాజీపేట మండలం ముక్కామలకు చెందిన పసుపులేటి నాగబాబు బృందానికి అవకాశం లభించింది. ఈ బృందంలో 16 మంది కళాకారులు ఉండగా, వారిలో నృత్య ప్రదర్శనకు పోస్ట్ బేసిక్ పాఠశాల పెంటపాడుకు చెందిన పూర్వ విద్యార్థిని కశిరెడ్డి కావ్యశ్రీ కి అవకాశం లభించింది.

ఉంగుటూరులో జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఉంగుటూరు హైస్కూల్ వద్ద శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా కిషోర్ బాలికలతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఆడపిల్లను రక్షిద్దాం.. ఆడపిల్లలను

చదివిద్దాం అంటూ ర్యాలీలో పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, సర్పంచ్ బందారు సింధు, హెచ్ఎం మీనా కుమారి, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సొంత నిధులతో బల్లకట్టు ఏర్పాటు

విశాలాంధ్ర-పెంటపాడు : తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం రావిపాడు గ్రామంలో ఎన్నికల హామీలలో భాగంగా బెండ్లపాలెం కాలనీ వాసులు రాకపోకలు సాగించేందుకు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సొంత నిధులతో

బల్లకట్టు ఏర్పాటు చేశారు. గురువారం ఆ బల్లకట్టును సందర్శించి వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి వచ్చేలాగా తగు చర్యలు తీసుకోవాలని అక్కడ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. త్వరలోనే ప్రభుత్వ అధికారులచే బల్లకట్టును ప్రారంభిస్తామని తెలియపరిచారు. ఈ బల్లకట్టను ఏర్పాటు చేయడంతో బెండ్లపాలెం గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ములగాల శివ, ద్వారబంధం సురేష్, శీలంశెట్టి శ్రీనివాస్, వంగూరి పాండురంగా, మాదాసు శ్రీనివాస్, పోతురెడ్డి చంద్రశేఖర్, కడియం శివ, ములగాల పని, నాగేశ్వరరావు, పెన్నాథ సూరి బాబు, బెండ్లపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

పశుపోషకులకు ప్రాధాన్యత

(1వ పేజీ తరువాయి)

కార్యక్రమాన్ని నిర్వహిస్తుంద న్నారు. పశువులు ప్రమాదవ శాత్తు మరణిస్తే పశుపోషకులు ఆర్థికంగా నష్టపోకుండా పశువులకు బీమా తీసుకోవాల న్నారు.

తక్కువ సమయంలో ఎక్కువ మేలు జాతి పెయ్య దూడలను పుట్టించడం ద్వారా గ్రామాలలో మేలు జాతి పశుసంపదను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా నామమాత్రపు ఫీజుతో లింగ నిర్ధారిత వీర్యాన్ని అందిస్తోందని..పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశుపోషకులకు 70% రాయితీపై పశుగ్రాస విత్తనాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు.

రామచంద్రపురం నియోజకవర్గంలో గతంలో కొంతమంది భూములను కబ్జా చేశారని..వారి నుంచి భూమిని తిరిగి తీసుకొని అర్హులైన రైతులకు అందించేలా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు మూర్తి, సహాయ సంచాలకులు కృష్ణ, ఎంపీపీ పంపన నాగమణి, సత్యవాడ గ్రామ సర్పంచ్ సలాది వెంకన్న, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కూలిన టెర్మినల్

(1వ పేజీ తరువాయి)

చేపట్టిన టెర్మినల్ భవనం పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇనుప రాడ్లుతో బిగించిన ఒక స్తంభం నేలలో దిగపడిపోవడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు సమాచారం. నిర్మాణ పనులు చేస్తున్న ఇద్దరు కూలీలు ఈ ప్రమాద బారిన పడి గాయాల పాలయ్యారని స్థానికులు వాపోయారు. ఒక్కసారిగా టెర్మినల్ భవనం కూలిపోవడంతో ఏం జరుగుతుందో తెలియక అక్కడ గందరగోళం నెలకొంది. ఈ సంఘటన ప్రమాదవశాత్తు జరిగిందా, లేక నిర్మాణ పనుల్లో నాసిరకం పనులు చేస్తున్నారా అన్న ప్రశ్నలు మండలం లోని ప్రజల్లో తలెత్తాయి. అధికారులు మాత్రం వివరాలు తెలిపేందుకు నిరాకరించారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నిర్లక్ష్యంగా నడపొద్దు

(1వ పేజీ తరువాయి)

చేయడం జరుగుతుందని, లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదన్నారు. . చివరిగా వైద్య పరీక్షలు నిర్వహించిన వాహన చోదకులకు కళ్ళజోళ్లను, రహదారుల భద్రత అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో విష్ణు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకట రామరాజు, సివిల్ ఇంజనీరింగ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ గిరీష్ కుమార్, జిల్లా రవాణా శాఖ ఎం వి ఐ లు సిహెచ్ వెంకటరమణ, కె ఎస్ ఎన్ ప్రసాద్, ఏ ఎం వి ఐ లు ఎం రల్లి కుమార్, ఎన్ ఎల్ ఎస్ లక్ష్మి, ఎస్ వి వి సత్యనారాయణ, ఏ ఎస్ పి తేజ, ఎన్ వై కే యువ వాలంటీర్ కె.రాజేష్, వివిధ కళాశాలల, పాఠశాలల వాహనల వాహన చోదకులు, వివిధ కళాశాలల విద్యార్థినులు పాల్గొన్నారు.

రాణించాలి

(1వ పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి)తో కలిసి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. దీనిలో భాగంగా స్థానిక అమరావతి సెంటర్ నుంచి సెయింట్ థెరిస్సా కళాశాల వరకు నిర్వహించిన బైక్ ర్యాలీని కలెక్టర్ వెట్రిసెల్వితో కలిసి శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) ప్రారంభించారు. అనంతరం సంతకాల సేకరణలో కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే బడేటి రాధకృష్ణయ్య(చంటి) సంతకాలు చేశారు. ఆడపిల్లలను సంరక్షించి విద్యావంతులను చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో 2225 అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయని ఇందులో 40,243 మంది 6 నెలల నుంచి 6 సంవత్సరాల పిల్లలు కలిగియున్నారని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 46 మంది పిల్లలను దత్తత ఇచ్చినట్టు తెలిపారు. శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ బాలికలు విద్యావంతులయ్యేందుకు ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కల్పించిందన్నారు. ఎటువంటి వివక్షకు తావులేకుండా అభివృద్ధి చెందగల సమాజాన్ని సృష్టించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా కలెక్టర్ సమక్షంలో సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శన ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో 8 మంది బాలికలతో ప్రదర్శించిన లంబాడీ ఫోక్ డ్యాన్స్, 6 మంది బాలికలతో ప్రదర్శించిన ఆడపిల్లను సేవ్ చేయు థీమ్, 7 మంది బాలికలతో అరుపు సాంగ్, తదితర ప్రదర్శనలు అధికారులను, తోటి విద్యార్థులను అబ్బురపరిచాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల పోటీల్లో పాల్గొని గెలుపొందిన బాలికలకు జిల్లా కలెక్టర్ మెమెంటోలు అందజేశారు. సమావేశంలో సెయింట్ థెరిస్సా కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, ఐసిడిఎస్ పిడి పి. శారద, డిసిపిఓ సూర్యచక్రవేణి, జిల్లా యువజన అధికారి దూలం కిషోర్, డిఇఓ శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో డిఇఓ వెంకట లక్ష్మమ్మ, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు వి. శ్రీలక్ష్మి, సెరికల్చర్ డిడి డి. వాణి , జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం, జిల్లా పంచాయితీ అధికారి కె. అనురాధ, సిడిపిఓలు, అంగన్వాడీ సూపర్ వైజర్లు, కార్యకర్తలు, సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల లెక్చరర్లు, విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కృషి

(1వ పేజీ తరువాయి)

నలుమూలల నుంచి నిత్యం అధిక సంఖ్యలో ప్రజలు జీజీహెచ్ ద్వారా వైద్య సేవలు పొందు తున్నందున జీజీహెచ్ మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ జిల్లాలో అన్ని అభివృద్ధి కార్యక్రమాల కంటే ఆసుపత్రి అభివృద్ధి ఎంతో ముఖ్యమైందన్నారు. కాకినాడ ఎంపీ ల్యాండ్స్ నిధులు అత్యధికంగా కేటాయించాలన్నారు. ఆసుపత్రిలో 500 పడకల ఎంసీహెచ్ బ్లాక్ భవనాలు నిర్మాణానికి 2014లో ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. లావణ్య కుమారి, డీఎంఅండ్ హెచ్వో డాక్టర్ జె. నరసింహ నాయక్, డిసిహెచ్ఎస్ ఎన్. స్వప్న, జీజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ ఎన్. శ్రీధర్, ఏపీ ఎంఎస్ఐడీసీ ఈఈ సీహెచ్ రత్నరాజు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డాక్టర్ పి.రాధాకృష్ణ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు అమన్ జైన్, అడగాలా శివ, ఇంటి గంగా రాజేష్, వి. ఉమామహేశ్వరి, ఎం. లక్ష్మణమూర్తి, డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, అద్దగర్ల శివ, జీజీహెచ్ వివిధ విభాగాల అధిపతులు ఇతర వైద్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహన

విశాలాంధ్ర-లింగపాలెం: ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని లింగపాలెం మండల రెవెన్యూ కార్యాలయంలో ఓటర్లకు అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించారు. రెవిన్యూ కార్యాలయపు ఆవరణలో రంగవల్లుల పోటీలు ఏర్పాటు చేశారు. ఓటు విలువను గుర్తిస్తూ విద్యార్థులకు వ్యాసరచన, ప్రసంగాల పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలకు శనివారం రెవిన్యూ కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో బహుమతులు అంద జేస్తారు. వీటితోపాటు సీనియర్ ఓటర్లను గుర్తించి సన్మానిస్తున్నట్లు తహసిల్దార్ నజీమ్ తెలిపారు.

బాలికలు విద్యలో రాణించాలి

విశాలాంధ్ర - కలిదిండి: బాలికలు విద్యలో రాణించి అభివృద్ధిలో బంగారుబాట వేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్

జి.కరుణ కుమారి బాలికలకు సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపీయుపి పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో రాణించి ముందుకు వెళ్లాలని కోరారు. బాలిక దినోత్సవం సందర్భంగా బాలికలకు వ్యాసరచన, డ్రాయింగ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన బాలికలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి.వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు నీలి సుమన్, చాన్ భాషా, ఏఎన్ఎం శ్రీదేవి, ఎస్.కె అబిదా బేగం, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ అభివృద్ధిపై 29న శిక్షణ

విశాలాంధ్ర- పాలకోడేరు : డైరెక్టర్ ఎపిఎస్ఐఆర్డిపిఆర్ విజయవాడ, జిల్లా పరిషత్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సీఈవో ఆదేశానుసారం ఈ నెల 29న పాలకోడేరు మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మండల స్థాయిలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, మండల పరిషత్ అభివృద్ధి ప్రణాళిక 2025- 26 సంవత్సరానికి సంబంధించి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి. రెడ్డయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.

బాల్య వివాహాలు నిరోధించాలి

విశాలాంధ్ర-ముదినేపల్లి : సమాజంలో బాల్య వివాహాలు నిరోధించేందుకు కృషి జరగాలని తహసీల్దార్ సుభాని అన్నారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని ముదినే పల్లి, బొమ్మినంపాడు, వడాలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో తహసిల్దార్ సుభాని మాట్లాడుతూ బాలికలను విద్యలో, అన్ని రంగాల్లో రాణించేందుకు వారికి

మానసిక, శారీరక, ఆరోగ్యవంతంగా ఉండేందుకు అవగాహన కల్పించాలన్నారు. బొమ్మినంపాడులో ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన, ముదినేపల్లిలో సూపర్వైజర్ ఝాన్సీ బాలికల తల్లిదండ్రులతో బాల్యవివాహాల వలన నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. రామకృష్ణ , ఎంఈఓ నరేష్ కుమార్, హెచ్ఎం వై. విజయకుమార్ , ఎంపీటీసీ డి. చిరంజీవి, అంగన్వాడి కార్యకర్తలు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పనులు కల్పించాలి

(1వ పేజీ తరువాయి)

హామీ పనులు కల్పించాలని, వలసలు నివారించే ప్రయత్నం చేయాలని, ఉపాధి హామీ కూలీలకు రోజు వేతనం 700 రూపాయలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జాబ్ కార్డుతో నిమిత్తం లేకుండా అడిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలని, ఉపాధి హామీలో చేసిన పనికి సకాలంలో వేతనాలు చెల్లించాలని మధు కోరారు. ఇప్పటికే గ్రామాలు వదిలి వలస వెళ్లిన వారిని తిరిగి గ్రామాలకు రప్పించి ఉపాధి పనులు కల్పించాలని, చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటి పరిస్థితులు ఏర్పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు, యువతి ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, వ్యవసాయానికి సాగునీరు అందిస్తే ఉపాధి అవకాశాలు పుష్కలంగా పెరుగుతాయని, వలసల నివారణకు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేశవపు అప్పలరాజు, పప్పు ఆదినారాయణ సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నక్క శ్రీనివాసరావు, రాజు, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రి సిబ్బంది ధర్నా

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం: ఏరియా ఆస్పత్రి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఐదు నెలల జీతాల బకాయిలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ ఏరియా కమిటీ కార్యదర్శి మందలపర్తి హరీష్ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ శుక్రవారం ధర్నా చేపట్టిన ఏరియా ఆస్పత్రి కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని ఉద్దేశించి హరీష్ మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాలకు చెందిన కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి నెలల తరబడి జీతాలు ఇవ్వకపోతే వారెలా బతుకుతారని హరీష్ ప్రశ్నించారు. ఐదు నెలల జీతాల బకాయిలు చెల్లించాలని కోరుతూ సమ్మె ప్రారంభించిన ఏలూరు సర్వజన ఆస్పత్రి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. ఏలూరు సిబ్బంది సమ్మెకు సంఘీభావంగా తాము ధర్నా చేపట్టామని తెలిపారు. ఏఐటీయూసీ ఏరియా కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏరియా ఆస్పత్రులలో పారిశుధ్యం, సెక్యూరిటీ సేవలను ముగ్గురు కాంట్రాక్టర్లు మాత్రమే నిర్వహిస్తున్నారని, వారు జీతాలు చెల్లించడంలో విపరీత జాప్యం చేస్తున్నారని, ఎన్నిసార్లు ఆందోళన చేస్తున్నా వారు పట్టించుకోవడం లేదని, ప్రభుత్వం కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. జీతాలు చెల్లించని పక్షంలో తాము కూడా సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఐదు నెలల జీతాల బకాయిలు చెల్లించాలని, తమ నుండి వసూలు చేసి సంస్థకు చెల్లించకుండా బకాయి పడిన పి.ఎఫ్. సొమ్మును సంస్థకు వెంటనే జమ చేయాలని కార్మికులు నినాదాలు చేశారు. ఏఐటీయూసీ ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓ.వి రాజు , కార్యదర్శి మందలపర్తి హరీష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.లక్ష్మీనారాయణ తదితరులు నాయకత్వం వహించారు.

బాల్య వివాహాలను నిరోధించాలి

విశాలాంధ్ర - గణపవరం: బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని ఐసిడిఎస్ గణపవరం సెక్టర్ సూపర్వైజర్ పి.తులసి అన్నారు. శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా గణపవరం చింతలపాటి సూరయమ్మ జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్లో బాలికలకు చదువు వల్ల కలిగే ఉన్నత స్థితి, పౌష్టికాహారం, బాల్య వివాహాల నిరోధక చట్టాలు, పోక్సో యాక్ట్ గురించి సూపర్వైజర్ అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు బాల భాస్కర్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆడపిల్లను రక్షిద్దాం... ఆడపిల్లను చదివిద్దాం అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిప్పరలో: పిప్పర హైస్కూల్లో బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సూపర్వైజర్ సిహెచ్ దుర్గ భవాని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం జయ వెంకటేశ్వర్లు, వాణిశ్రీ, దిలీప్ అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

విశాలాంధ్ర - కామవరపుకోట : జాతీయ బాలికా దినోత్సవ వేడుకలను మండలంలోని కామవరపుకోట ఆదిత్య పబ్లిక్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న విద్యా, బాల్యవివాహాలు, హక్కుల రక్షణ, సమాన విద్య, స్వేచ్ఛ గురించి బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. ప్రభాకరరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

దాలి నాయుడు మృతి సీపీఐ, ఏఐటీయూసీకి తీరని లోటు

విశాలాంధ్ర -ఏలూరు : సుదీర్ఘకాలంగా సిపిఐలో పనిచేసిన దాలినాయుడు మరణం పార్టీకి తీరని లోటని సిపిఐ, ఏఐటియూసి నాయకులు అన్నారు. సిపిఐ ఏలూరు ఏరియా సీనియర్ నాయకులు, ఏఐటియుసి నాయకులు చింతల దాలినాయుడు (86) మృతికి సిపిఐ, ఏఐటియుసి నాయకులు, పలు ప్రజా సంఘాల నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న దాలి నాయుడు శుక్రవారం స్థానిక సత్రంపాడు ప్రాంతంలోని ఎంఆర్సి కాలనీ వద్ద గల తన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. దీంతో సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్ ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించడంతో పాటు సిపిఐ పతాకాన్ని ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు, ఏఐటియుసి ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య తదితరులు దాలి నాయుడు భౌతికకాయంపై పుష్ప

మాలలు వేసి జోహార్లు అర్పించారు. ఏఐటియుసి జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు వరక శ్యామల, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బజంత్రీ శ్రీనివాసరావు, ఏపీ ప్రజానాట్య మండలి నాయకులు పల్లి వెంకటనారాయణ, పాటూరి నాగేశ్వరరావు, చేనేత కార్మిక సంఘం నాయకులు బల్ల కనక దుర్గారావు, ఎర్ర వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు కొండేటి బేబీ, ఎం.విజయ, ఏ.లక్ష్మీ ఇందిరా, జి.స్వాతి, కె.రాంబాబు తదితరులు భౌతికకాయంను సందర్శించి నివాళులర్పించి దాలినాయుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. చింతల దాలినాయుడు ఏలూరు జూట్ మిల్లులో ఏఐటియుసి నాయకుడుగా సుదీర్ఘకాలం పనిచేశారని, ఆ సమయంలో కార్మికుల సమస్యల కోసం ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఏలూరు నగరంలోని కొత్తపేట సిపిఐ కార్యదర్శిగా పనిచేసిన అనంతరం ప్రస్తుతం సత్రంపాడు ఎంఆర్సి కాలనీ సిపిఐ కార్యదర్శిగా పనిచేస్తూ సిపిఐ బలోపేతానికి, ఏఐటియుసి సంస్థాగత నిర్మాణానికి ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా సిపిఐ, ఏఐటీయూసి నాయకులు కొనియాడారు. చింతల దాలినాయుడు మృతికి సిపిఐ ఏలూరు జిల్లా సమితి తీవ్ర సంతాపం తెలిపింది. సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య దాలి నాయుడు మృతదేహాన్ని సందర్శించి పుష్పమాలవేసి నివాళులర్పించారు. దాలినాయుడు మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని పేర్కొంటూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

పారిశుధ్య కార్మికుల జీతాలు విడుదల చేయాలి

విశాలాంధ్ర- నూజివీడుటౌన్: ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ పెండింగ్ జీతాలు, పీఎఫ్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ - వర్కర్స్ యూని యన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో శుక్రవారం నూజి వీడు ఏరియా హాస్పిటల్ సబ్ గేటు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నూజివీడు నియోజకవర్గ ఏఐటీయూసీ కార్యదర్శి చాట్ల పుల్లారావు మాట్లాడుతూ కార్మికులకు గుత్తేదారులు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదన్నారు. వేతనాలు ఎప్పుడు ఇస్తారో, ఎప్పుడు వేస్తారో తెలియని పరిస్థితి అన్నారు. మూడు నెలల నుండి జీతాలు పెండింగ్లో ఉండటంవల్ల కార్మికులు చాలా ఇబ్బందు లకు గురి అవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే వారి అకౌంట్లో జమ చేయాలన్నారు. పిఎఫ్లు జమ చేస్తున్నారో లేదో కూడా తెలియడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.

కార్మికులకు సంబంధించి గుత్తేదారు వ్యవస్థను రద్దు చేయాలని, పురపాలక కార్మికుల తరహాలో ఆప్కాస్ లో కలపాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా చెల్లించాలని, సంవత్సరానికి 2 జతలు యూనిఫామ్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ శానిటేషన్ కార్మికులు రమాదేవి, మణి, సత్యవతి, రషీద, సుందరి, సుమలత ,అజయ్, సిమోను, శ్రీను, కనకంబరం, మాలిని, నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

విశాలాంధ్ర-కైకలూరు: క్షేత్రస్థాయిలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు రూరల్ సీఐ వి.రవికుమార్, ఎస్.ఐ రాంబాబు తెలిపారు. జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కొల్లేరు పల్లె వాడ నుండి పెద్దింట్లమ్మ వారి గుడి వరకు వెళ్లే మార్గంలో నిర్మించిన బ్రిడ్జిపై ఎటువంటి ప్రమాదాలు, ఇబ్బందులు కలగకుండా ఉండేలాగా ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు కొరకు కైకలూరు రూరల్ పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సిగ్నల్ లైటింగ్స్ ఏర్పాటుకు నిపుణులతో సన్నాహాలు చేశారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవంలో భాగంగా పెద్దింట్లమ్మ గుడి ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు అనువుగా నిర్మించిన వంతెనపై వాహన రాకపోకలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేలాగా విజయవాడ, హైదరాబాద్ ప్రాంతాల నుంచి నిపుణులను రప్పించి వారితో క్షేత్రస్థాయిలో

ఎక్కడెక్కడ రహదారి ప్రమాదాల నివారణ కొరకు సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలన్న విషయాలపై సన్నాహ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కైకలూరు రూరల్ సీఐ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రహదారులను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలాగా క్షేత్రస్థాయిలో తగిన రక్షణ చర్యలను పోలీసు శాఖ, ఇతర శాఖల సహకారంతో తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

దాలినాయుడు మృతి ఉద్యమాలకు తీరనిలోటు

సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర -భీమవరం: సీపీఐ ఏలూరు ఏరియా సీనియర్ నాయకుడు చింతల దాలినాయుడు మృతి పట్ల సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు తీవ్ర సంతాపాన్ని తెలిపి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోనాల మాట్లాడుతూ నాలుగైదు దశాబ్దాలకు పైగా పార్టీ పట్ల ఎంతో అభిమానం, అంకితభావంతో పనిచేస్తున్న మంచి కమ్యూనిస్టు దాలినాయుడు అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ నిర్వహించిన అన్ని ఉద్యమ, పోరాటాల్లో పాల్గొని తనవంతు పాత్ర నిర్వహించేవారన్నారు. దాలినాయుడు మృతి కమ్యూనిస్టుపార్టీకి తీరని లోటుగా పేర్కొంటూ నివాళులర్పించారు.

ప్లాస్టిక్ నిషేధంలో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర -భీమవరం: ప్లాస్టిక్ వాడకంతో అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ప్రజలందరూ సామాజిక బాధ్యతగా అరికట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీని భీమవరం పురపాలక సంఘం, శ్రీవిజ్ఞానవేదిక, అల్లూరి సీతారామరాజు యువజన సంఘం సమాఖ్య ఆధ్వర్యంలో తిరుమల స్కూల్ విద్యార్థులతో నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వాలు కూడా ఈ విషయంపై అనేక అవగాహన ప్రచార కార్యక్రమాలను చేపడుతున్నాయన్నారు. ఫిబ్రవరి 1 నుంచి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తున్నామని అన్నారు. మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో క్యారీ బ్యాగులు, డిస్పోజబుల్ టీ గ్లాసులు నిషేధిస్తున్నామని, హోటల్స్, కర్రీ పాయింట్స్ , ఫంక్షన్ హాల్స్ డిస్పోజబుల్స్ స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువులను తప్పక వినియోగించాలన్నారు. కార్యక్రమంలో డ్వామా పి.డి.వేణుగోపాల్రావు, కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్మేళా

విశాలాంధ్ర - ఉండి : వచ్చే నెల మూడో తేదీన ఎన్ఆర్పి అగ్రహారం ఉండి ఐటిఐ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వేగేశ్న శ్రీనివాసరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడో తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అక్కమాంబ టెక్స్టైల్స్లో జాబ్మేళా జరగనున్నట్లు పేర్కొన్నారు. ఐటిఐ లో ఫిట్టర్, ఎలక్ట్రీషియన్లు, వెల్డర్, అభ్యర్థులు అర్హులన్నారు. అప్రెంటిస్ కాలంలో రూ.పదివేలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రణాళిక

విశాలాంధ్ర- లింగపాలెం : లింగపాలెం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి పరీక్షలలో ఈ ఏడాది నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను ఈయన వివరించారు. మండలంలో దాదాపు 500 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు

సిద్ధపడుతున్నారని తెలిపారు. వీరికి ప్రతిరోజు రెండు గంటలు అదనపు తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.గత ఏడాది 89 శాతం మాత్రమే ఉత్తీర్ణత వచ్చిందని దీన్ని నూరు శాతానికి తీసుకువెళ్లాలనేదే తమ లక్ష్యమని అన్నారు. మండలంలో పనిచేస్తున్న మరో విద్యాశాఖ అధికారి రవీంద్రతో కలిసి నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నామని తెలిపారు. పదవ తరగతిలో చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నామని అన్నారు.పరీక్షలకు అవసరమైన ప్రశ్న జవాబులతో కూడిన విజయ కేతనం పుస్తకాన్ని,తెలుగు ఆంగ్లంలో ముద్రించిన సక్సెస్ మోడల్ బుక్కును ప్రతి విద్యార్థికి అందజేశామని వీటి వల్ల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం ఉందని తెలిపారు.

పగిలిన పైపులైను... తాగునీటికి ఇబ్బందులు

విశాలాంధ్ర -లింగపాలెం : మండల కేంద్రమైన లింగపాలెంలో మంచినీటి పైపులైను పగిలిపోతుండటంతో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని రోజులుగా గ్రామంలో ఇదే పరిస్థితి కొనసాగుతెంది. మండల కార్యాలయాల సముదాయాల పరిధిలో పైపులైను పగలటం వల్ల కార్యాలయాలకు వెళ్లే మార్గమంతా నీటిమయమైంది. దీంతో ఈ మార్గంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం వాటిల్లింది. కార్యాలయానికి వచ్చే అధికారులు, సిబ్బంది,

ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పైపులైను పగలటానికి కారణాలను స్థానిక ప్రజలు తహసీల్దార్ నజీమ్‌కు ఫిర్యాదు చేశారు. జియో పైపులైను మంచినీటి పైపులైను కింద నుంచి వేస్తున్నారని ఈ పనులు సక్రమంగా చేయకపోవడం వల్ల మంచినీటి పైపులైను పగులుతుందని స్థానికులు తహసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. జియో పైప్ లైన్‌ను సక్రమంగా వేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉందని కోరుతున్నారు.

ఆడపిల్లలను రక్షిద్దాం

విశాలాంధ్ర- పాలకోడేరు : ఆకివీడు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ వాణి విజయరత్నం ఆదేశానుసారం పాలకోడేరు మండలం విస్సాకోడేరు గ్రామంలో

ఐసిడిఎస్ సూపర్వైజర్లు సూర్య కుమారి, పార్వతీ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు మాట్లాడుతూ నేటి సమాజంలో పురుషునితో పాటు స్త్రీలకు కూడా సమాన హక్కులు సాధించుకున్న ఘనత మహిళలకు చెందుతుందన్నారు. ప్రస్తుతం స్త్రీలు లింగ వివక్షకు లోను అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమాజంలో ప్రతి ఒక్కరిని చైతన్య పరిచి ఆడ శిశువులకు రక్షణ కల్పించి వారిని ఉన్నత శిఖరాలకు తీర్చే బాధ్యత వహించే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం అంగన్వాడి వర్కర్లు, స్కూల్ విద్యార్థులచే గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పద్మ, రత్న మాణిక్యం, సంగీత, ధనలక్ష్మి, మంగతాయారు, దైవకృప, జగదీశ్వరి, సూర్య కుమారి, బిందు తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రి సిబ్బంది నిరవధిక సమ్మె

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ మెడికల్ కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఏలూరు జిల్లా కమిటీ పిలుపు మేరకు ఏరియా హాస్పిటల్ శానిటరీ వర్కర్స్, సెక్యూరిటీ సిబ్బంది శుక్రవారం నిరవధిక సమ్మె ప్రారంభించారు. సంఘం గౌరవ అధ్యక్షులు జంపన వెంకటరమణరాజు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ శానిటరీ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్టు ఏజెన్సీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ,ఇతర సమస్యలు పరిష్కరించాలని గత నెలలో భోజన విరామ సమయంలో ఆందోళనలు నిర్వహించినట్టు తెలిపారు. కాంట్రాక్టర్ అధికారులు, కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ మేరకు ఆందోళన విరమించినట్టు తెలిపారు. నేటికీ కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయకపోవడం, ఇతర సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో నిరవధిక సమ్మె చేయవలసి వచ్చిందన్నారు .చాలీచాలని వేతనాలతో దుర్భరమైన పరిస్థితి ఎదుర్కొంటున్న పారిశుద్ధ్య కార్మికులకు , ప్రభుత్వానికి ఏజెన్సీల పేరిట దళారుల వ్యవస్థను కొనసాగించడం సహేతుకం కాదని , ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒకటైన కాంట్రాక్ట్ ఏజెన్సీని

తొలగించి ప్రభుత్వమే ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పరిగణించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు ఇవ్వవలసిన నాలుగు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, కార్మికుల వేతనాలు నుండి కట్ చేసిన డబ్బులను పిఎఫ్ ఖాతాలకు జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు వేముల రాజు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు, కాంట్రాక్టర్ కు విన్నవించుకున్నామని,పలు రూపాల్లో ఆందోళనలు నిర్వహించామని, ఎవరు స్పందించక పోవడంతో నిరవధిక సమ్మె చేయడం జరుగుతుందని, పెండింగ్ వేతనాలు, పిఎఫ్ ఖాతాలకు డబ్బులు జమ చేయాలని ఈఎస్ఐ ,ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శి కుంచె వసంతరావు మేరీ, దయామణి, చంద్రకళ ప్రభావతి , జె.దుర్గారావు,పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాల హామీని అమలు చేయాలి

27 నుంచి అర్జీల స్వీకరణ జయప్రదం చేయండి

విశాలాంధ్ర- ఏలూరు : ఎన్నికల సమయంలో పేద ప్రజలకు ఉచితంగా ఇంటి స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలు గడిచినప్పటికీ హామీల అమలుకు నోచుకోకపోవడం విడ్డూరంగా ఉందని సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ విమర్శించారు. ప్రభుత్వ హామీలు అమలు చేసే వరకు పేదల పక్షాన సిపిఐ పోరాడు తూనే ఉంటుందని స్పష్టం చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు ఏరియా సమితి ముఖ్య నాయకుల సమావేశం అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హేమ శంకర్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పేద ప్రజలకు చాలీ చాలనీ స్థలాలు కేటాయించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో గత వైసిపి ప్రభుత్వం పేద ప్రజలకు కేటాయించిన అరకొర ఇంటి స్థలాలను పెంచి పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇస్తామన్న హామీని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన గృహ నిర్మాణ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుని ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ హామీలను కూటమి ప్రభుత్వం తక్షణం అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఏలూరు ఏరియా

సమితి, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల జనవరి 27వ తేదీ నుండి రెండు వారాల పాటు లబ్ధిదారుల నుండి అర్జీలు సేకరించి ప్రభుత్వానికి అందజేసే కార్యక్రమంలో లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా సమితి సహాయ కార్య దర్శి కురెళ్ల వర ప్రసాద్, మావూరి విజయ, కొండేటి బేబీ, కొల్లూరి సుధా రాణి, బళ్ల కనక దుర్గారావు, భజంత్రీ శ్రీనివాస రావు, గొర్లి స్వాతి, కొండేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజుకు మాతృవియోగం

విశాలాంధ్ర - కామవరపు కోట : సిపిఐ కామవరపుకోట మండల కార్యదర్శి టీవీఎస్‌రాజు తల్లి తాడిగడప గజేంద్రమ్మ (85) శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. గజేంద్రమ్మకు మొత్తం 11 మంది సంతానం కాగా వారిలో టీవీఎస్

రాజు ఒకరు. సిపిఐ నాయకులు, పలు పార్టీలకు చెందిన నాయకులు గజేంద్రమ్మ మృతదేహాన్ని సందర్శించి, టీవీఎస్ రాజు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గజేంద్రమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య గజేంద్రమ్మ పార్థివ దేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు.గజేంద్రమ్మ మృతికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు,సిపిఐ సీనియర్ నాయకులు ఎం.వసంతరావు, సిపిఐ ద్వారకాతిరుమల మండల కార్యదర్శి గొలిమే బాల యేసు, జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జివి రమణ రాజు,చింతలపూడి మండలం కార్యదర్శి కంచర్ల గురవయ్య, సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ, అధ్యక్ష, కార్యదర్శులు షేక్ ఇబ్రహీం, వీరమల్ల మధు, జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ ఆర్ కృష్ణ బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు వీరమల్ల సత్యనారాయణ తదితరులు గజేంద్రమ్మ మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

ఏపీ విద్యుత్ మీటర్ రీడర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -ఏలూరు : విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ప్రతి నెల వేతనాలు ఎస్క్రో అకౌంట్స్‌ను ప్రారం భించాలని ఎస్సీ సాల్మన్ రాజును ఏఐటియుసి నాయకులు కోరారు. ఏఐటియుసి అనుబంధ సంఘమైన ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ 2025 క్యాలెండర్ను శుక్రవారం విద్యుత్ శాఖ ఏలూరు ఎస్సీ సాల్మన్ రాజు

నేతృత్వంలో యూనియన్ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, ఏఐటీయూసీ ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఏపీ విద్యుత్ మీటర్ లీడర్స్ యూనియన్ ఏలూరు జిల్లా నాయకులు ఓ.శ్రీనివాసరావు, కే.మల్లేశ్వరరావు, జి.దుర్గారావు, పి.జాకబ్, డి.శంకర అప్పారావు, బి.స్వామి, యు. వెంకటరత్నం, జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కొల్లేరు ప్రజల సమావేశం

విశాలాంధ్ర-కైకలూరు: కొల్లేరు ప్రజల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదంతో, కొల్లేరు ప్రజల భవిష్యత్తు కోసం నేడు ట్రావెల్స్ బంగాళాలో జరిగే సమావేశాన్ని జయప్రదం చేయాలని వడ్డీ సాధికారిక కన్వీనర్ భలే యేసు రాజు పిలుపునిచ్చారు. ఐదేళ్లకు ఒక్కసారి పదేళ్లకు ఒక్కసారి కొల్లేరుపై తీర్పులు వస్తూనే ఉన్నాయని, మన భవిష్యత్తును గూర్చి మనం పడుతున్న కష్టాల గురించి ఎలుగెత్తి ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి అధికారులకు తెలియచేయాలన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల పేరుతో మళ్లీ కొల్లేరులో ప్రశాం తంగా జీవిస్తున్న కొల్లేరు ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా చాలా చోట్ల ప్రోక్లైన్లతో, జీరో పాయింట్ చెరువులను ధ్వంసం చేస్తున్నా రన్నారు. ఈ సభకు కొల్లేరు తీర ప్రాంతంలో ఉన్న ఆయా గ్రామాల సర్పంచులు, పెద్దలు, అన్ని పార్టీల నాయ కులు,ప్రజలు వివిధ హెూదాల్లో ఉన్న రాజకీయ నాయకులు హాజరు కావాలని కోరారు.

CHANGE OF NAME

I, PEDAMALU AV SAI SHANMUK ALIAS PEDAMALLU ACHUTHA VENKATA SAI SHANMUK S/O A.V.S RAMAKRISHNA R/o 6-301/1A chinna Ramachandrapuram, Ganapavaram, West Godavari district Andhra Pradesh-534198 have changed my name to Pedamallu **A.V.SAI SHANMUK**

CHANGE OF NAME

I, MUTYALA SANTHI (New Name), W/o MUTYALA DANIYELU RAJU, Previously Called SODADASI SANTAMMA (Old Name), Resident of D.No.2-131, Harijana Peta, Juvvalpalem Village, Elurupadu (Po), Kalla Mandal, W.G.Dt-534236, Andhrapradesh. I have changed my name from **SODADASI SANTAMMA (Old Name) To MUTYALA SANTHI (New Name)** for all practical purposes.

CHANGE OF NAME

I, **Podapati Annapurna**, D/o **Podapati Adward,** resident address 1-59, Komarada Road, Gorlamudi, Bhimavaram Mandal, WG Dist, AP, 534208, have changed my name from **Podapati Mary (Old name) to Podapati Annapurna (New name).** Henceforth, all my documents and correspondence will continue with my new name **Podapati Annapurna.**

పాడి రైతులకు భరోసా

విశాలాంధ్ర – సీతానగరం: పాడి రైతులకు భరోసాగా పశు వైద్య శిబిరాలు నిర్వహణ అని మండల పశు వైద్య అధికారి డాక్టర్ ఫణీంద్ర అన్నారు. జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో మండలంలో గల ఇనగంటివారిపేట రైతు సేవా కేంద్రంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఫణీంద్ర మాట్లాడుతూ పశు వైద్య శిబిరం ద్వారా సుమారు 64 పశువులకు,200 జీవాలకు చికిత్సలు చేయగా 42 మంది రైతులు లబ్ధి పొందారు అని అన్నారు. మండలంలో జనవరి 27 రఘుదేవపురం, 28 ఉండేశ్వరపురం, 29 కూనవరం, 30 నాగంపల్లి గ్రామాల్లో ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తారన్నారు. సర్పంచ్, వైస్ ఎంపీపీ, కూటమి నాయకులు, వైద్య సిబ్బంది

29న ఆర్టీసీ పార్సిల్స్ వేలం

విశాలాంధ్ర – రాజమహేంద్రవరం రూరల్ : ఈ నెల 29న జరగనున్న పార్సిల్స్ బహిరంగ వేలం పాటను ఆసక్తి ఉన్న పాటదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసీ) అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ (కమర్షియల్) కె.మాధవ్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలోని ఆర్టీసీ డిపోలో ఈనెల 29వ తేదీ ఉదయం 10:30 గంటలకు అన్ క్లెయిమ్డ్, అన్ ఐడెంటిఫైడ్ పార్సిల్‌కి సంబంధించి బహిరంగ వేలం పాట ఏర్పాటు చేశామన్నారు. పార్సిల్ బుకింగ్ కార్యాలయం వద్ద జరగనున్న ఈ బహిరంగ వేలం పాటలో ఆసక్తి ఉన్న పాటదారులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

కళాశాలకు వస్తువుల వితరణ

విశాలాంధ్ర – పిఠాపురం : పిఠాపురం పట్టణంలో జాతీయ రహదారి వద్ద నూతనంగా ప్రారంభించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వంత భవనానికి దాతలు అవసరమైన సౌకర్యాలను సమకూరుస్తున్నారు. పిఠాపురానికి చెందిన శ్రీ సిద్ధి వినా యక వైష్ణవి జనరల్ స్టోర్స్, గణేష్ మెడికల్స్ అధినేత సిహెచ్‌వి సుబ్రహ్మణ్య శ్రేష్టి కళాశాలకు ఉపయోగపడే ఒక టేబుల్, కుర్చీని అందించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి సుభాషిణి తెలిపారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్య శ్రేష్టికి ప్రిన్సిపాల్ అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

భూముల రీ సర్వేకి హెల్ప్ లైన్ ఏర్పాటు

విశాలాంధ్ర – కరప : రైతుల భూముల రీ సర్వేలలో వచ్చే సందేహాలను నివృత్తి చేయడానికి హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్టు సర్వే సెటిల్మెంట్ భూ రికార్డుల శాఖ సంచాలకులు ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. భూ యజమానులతో పాటు సర్వే రెవెన్యూ అధికారులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5:30 వరకు అందుబాటులో ఉంటారు. అధికారులు నిర్ధారించిన కొలతలపై అప్పీలు చేసుకునేందుకు అందరికీ అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని భూ యజమా నులు సద్వినియోగం చేసుకోవాలని కరప మండల రెవెన్యూ అధికారి ఎన్ సత్యనారాయణ పేర్కొన్నారు. హెల్ప్ లైన్ 8143679222 సంప్రదించాలన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర – కాకినాడ : జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కాకినాడ రూరల్ మండలంలో వాకలపూడి వద్ద ఉన్న కోరమాండల్ ఇంటర్నేషనల్ సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోరమాండల్ ఇంటర్నేషనల్ యూనిట్ హెడ్ సిహెచ్ శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మొక్కను నాటారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గొల్లప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం నిమిత్తం రూ.16 లక్షల చెక్కును కోరమాండల్ సంస్థ ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా రూపొందించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్..కోరమాండల్ సంస్థ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఇటువంటి మంచి కార్యక్రమాన్ని కోరమాండల్ సంస్థ నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. నేడు సమాజంలో బాలికల పట్ల జరుగుతున్న పలురకాల వివక్ష, హింస మొదలగు అంశాల గూర్చి ప్రస్తావిస్తూ బాలికలు చాలా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.బాలికలు చదువును నిర్లక్ష్యం చేయకుండా కనీసం డిగ్రీ వరకు కొనసాగించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. బాలికల రక్షణలో భాగంగా ప్రత్యేకంగా వాట్సాప్ టోల్ ఫ్రీ నంబర్‌ను ఏర్పాటుచేసామన్నారు. ఎవరికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా వెంటనే వాట్సాప్ నెంబర్–7331126044కు మెసేజ్ చేస్తే వెంటనే స్పందించి వారికి రక్షణ కల్పిస్తామని జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. అనంతరం యూనిట్ హెడ్ సిహెచ్ శ్రీనివాసరావు కోరమాండల్ చేపడుతున్న పలురకాల కమ్యూనిటీ అభివృద్ధి, బాలికల, మహిళా సాధికారత కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం ప్లాంట్ పరిసర ప్రాంతాలలో పలు ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న ప్రతిభావంతులైన, పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన 30 మందికి సైకిళ్ళు జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారా వెంకట్, కోరమాండల్ ఫైనాన్స్ మేనేజర్ కృష్ణ కిషోర్, సిఎస్ఆర్ మేనేజర్ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన :ఆదిలక్ష్మి

విశాలాంధ్ర – జగ్గంపేట : విద్యార్థి దశ నుంచే చట్టాలపై బాలికలకు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు టి ఆదిలక్ష్మి అన్నారు. శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ జగ్గంపేట ప్రాజెక్ట్ సీడీపీవో పూర్ణిమ అధ్యక్షతన నిర్వహించారు. ఈ నిర్వహించిన సమావేశంలో ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలని, ఆ లక్ష్యాలను మరవ కూడదన్నారు. తల్లిదండ్రులు బాలికలపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. బాలలు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. బాలలను లైంగిక వేధింపులకు గురి చేసినా, బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్నా చైల్డ్ లైన్ 1098కి లేదా పోలీసు 112కి సమాచారం ఇవ్వాలన్నారు. సిడిపిఒ పూర్ణిమ మాట్లాడుతూ ఆడపిల్లను రక్షిద్దాం, చదివిద్దాం అనేది అందరిలోనూ పునాది రాయిగా మారాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి ర్యాలీ నిర్వహించి, ఆర్టీసి కాంప్లెక్స్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్టు కో ఆర్డినేటర్ బి శ్రీనివాసరావు, సీఐ వైజర్ కె శ్రీనివాస్, వెలుగు ఏపీఎమ్ బి ప్రశాంతి, రాజపూడి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శ్రీరామ్, పిహెచ్ ఎన్ లక్ష్మీ కాంతం, సిహెచ్ సి లక్ష్మీ, మౌనిక, ఇంఛార్జి హెచ్ ఎం హస్రనా బేగం, సూపర్వైజర్లు సునీత, అమ్మాజీ, అంగన్వాడీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, స్కూల్ బాలికలు పాల్గొన్నారు.

బాలికల చదువు సమాజానికే వెలుగు : మూర్తి

విశాలాంధ్ర – రాజానగరం : బాలికలు చదువు సమాజానికే వెలుగు చూపుతుందని గాయత్రి విద్యాసంస్థల కార్యదర్శి వివివిఎస్ఎన్.మూర్తి అన్నారు. జాతీయ బాలికా శిశు దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కానవరం గ్రామంలోని గాయత్రి విద్యాసంస్థల నందు బాలికల దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు బాలికలు ప్రతిఒక్కరు చదవడం ఎంతో ముఖ్యమన్నారు. విద్యాసంస్థల ప్రిన్సిపాల్ దేవి బంగారం మాట్లాడుతూ అమ్మాయిలు తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి అవసరమైన సాధనాలు మరియు అవకాశా లను అందించడం కోసం తమ విద్యాసంస్థలు ద్వారా అహర్నిశలు కృషి చేస్తామన్నారు. అనంతరం విద్యార్థులు బాలిక అనే అక్షరాలు ప్రదర్శించిన విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి.

సృజన స్కూల్లో

మండల కేంద్రమైన కోరుకొండ గ్రామంలోని సృజన ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు కరెస్పాండెంట్ షణ్ముఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ

జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన రాజానగరం హై స్కూల్ గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సమాజంలో బాలికలు ఎదుర్కోవాల్సిన సమస్యలైన బాల్యవివాహాలు, ఆత్మరక్షణ చర్యలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అసోసియేట్ ప్రొఫెసర్ కవిత అవగాహన కల్పించారు.ఎన్ఎస్ఎస్ పివో షేక్ మీరా,స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.నాగమణి, పిఈటి వి.సుబ్బలక్ష్మి, ఐసీడీఎస్ సిబ్బంది,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక పురోగతి సాధించాలి

విశాలాంధ్ర – రాజానగరం : తమ సంస్థ ఉచితంగా అందిస్తున్న టైలరింగ్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని అందివచ్చిన అవకాశాలతో మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధించాలనీ సుంకర ఫౌండేషన్ అధినేత డాక్టర్ సుంకర వెంకటేశ్వరరావు అన్నారు.రాజానగరం మండలం దివాన్ చెరువు గ్రామానికి చెందిన సుంకర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంగంపేట మండలంలోని కొత్త కోటపాడు మహిళలకి ఉచిత టైలరింగ్ శిక్షణ తరగతులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే ప్రత్యేక లక్ష్యసాధనతో కృషి చేయాలన్నారు. గతంలో ఇదే గ్రామంలో ఉచిత మగ్గం శిక్షణ తరగతులు నిర్వహించి నట్లు గుర్తు చేశారు. దీనిలో భాగంగా సుమారు 60 మంది మహిళలు శిక్షణ తరగతులకి హాజరైయ్యారు. మేనేజింగ్ ట్రస్టీ సుంకర వీరాస్వామి,సత్యనారాయణ, గంగాధర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నాగమణి, మీనా, కుమారి, మౌనిక, నాగమణి పాల్గొన్నారు.

బాలికలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

విశాలాంధ్ర – సీతానగరం: బాలికలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టిబాబు అన్నారు. శుక్రవారం సీతానగరం గ్రామంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ చిట్టిబాబు ఆధ్వర్యంలో ఘనంగా సుభాష్ చంద్ర బోస్ జయంతి, జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జనవరి 23న దేశ భక్తుడు సుభాష్ చంద్ర బోస్ జయంతి పురస్కరించుకొని పరాక్రమ దివస్ గా సైనికులు జరుపుకుంటారని అన్నారు. సుభాష్ చంద్ర బోస్ జీవించిన కొద్ది కాలంలోనే భారత దేశ స్వాతంత్రం కోసం సైన్యాన్ని ఏర్పాటు చేసి ప్రపంచ చరిత్రలో చెరగని ముద్ర వేశారన్నారు. అలాగే బాలికలను విద్యా, వైద్య మొదలగు అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందించి వారి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి ప్రోత్సాహం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు సుధామాయి, ఆంగ్ల ఉపాధ్యాయులు సుబ్బారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఓటరు దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర – కాకినాడ : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీలో ఓటు హక్కు ప్రాధాన్యాన్ని వివరిస్తూ ప్రజలలో ఓటు చైతన్యాన్ని కలిగించనున్నారు. ఈ ర్యాలీ శనివారం ఉదయం 7 గంటల నుంచి జిల్లా పరిషత్ సెంటర్‌లో ప్రారంభమై..కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయం వరకు జరగనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లపై అదనపు కమిషనర్ కేటి సుధాకర్ నగరపాలక సంస్థలోని సిబ్బందితో సమావేశమయ్యారు.

మంచినీటి పైపులైన్ పనులు ప్రారంభం

విశాలాంధ్ర -కొవ్వూరు : గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలకు గోదావరి జలాలను శుద్ధిచేసి అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని సత్యవతి నగర్‌లో ప్రజలకు మంచినీరు అందించడంలో భాగంగా 4.7 లక్షల వ్యయంతో మంచినీటి పైపైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పట్టణంలోని సత్యవతి నగర్ కాలనీలో ప్రజలు తాగునీరుకు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 4.7 లక్షలు వ్యయంతో వాటర్ పైపైన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సత్యవతి నగర్ ప్రజలు కులాయి కనెక్షన్లకు అర్జీలు పెట్టుకోవాలని తక్షణమే మంచినీటి కొళాయి కనెక్షన్లు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సూరపనేని చిన్ని, కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ, తెలుగుదేశం సీనియర్ నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ టీవీ రామారావు, జనసేన పట్టణ అధ్యక్షులు దేగల రాము, పట్టణ మహిళా అధ్యక్షులు నవ్య మున్సిపల్ సిబ్బంది సత్యవతి నగర్ నివాసులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర - గండేపల్లి : జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మురారి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గండేపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కేవీ నరేష్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు 'ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికలకు సాధికారత' అనే థీమ్ గురించి బాలికలకు వారి భవిష్యత్తును నడిపించడా నికి, సమాజంలో వారి కీలకపాత్రను గుర్తించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పి సరిత డిప్యూటీ డిఎంహెచ్ఓ పెద్దాపురం వారు హాజరై ఆడపిల్లలను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఎన్వీఎస్ బిఆర్ శర్మ, హైస్కూల్ హెడ్ మాస్టర్ ఎ అమ్మాజీ, పిహెచ్ఎన్ బి రుతమ్మ, హెల్త్ సూపర్వైజర్ ఎ చెల్లారావు, హెచ్‌వి, పి ఈశ్వరమ్మ ఎమ్ ఎల్‌హెచ్‌పి జి ఉషారాణి, ఏఎన్ఎం సంపూర్ణ దుర్గ, ఆశా కార్యకర్తలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

భోజనం ప్లేట్లు, బాటిల్స్ పంపిణీ

విశాలాంధ్ర - ఆలమూరు : మండల కేంద్రమైన ఆలమూరు కండ్రికపేట ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ ఏజిపి బూసి విద్యా ప్రసన్న విద్యార్థులకు భోజనం ప్లేట్లు, వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు ఉచితంగా ప్లేట్లు అందించిన విద్యా ప్రసన్నని పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అద్దరి శ్రీనివాసరావు, సహోపాధ్యాయులు పిల్లి రాంబాబు, ముప్పిరి వెర్రియ్య, దిడ్డి రాము, నెల్లి చిన్న, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మేడపాటి అరవాలమ్మ పాల్గొన్నారు.

మల్టీప్లెక్స్ థియేటర్స్‌లో ఆహారధరలు నియంత్రించాలి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ నగరంలోని మల్టీప్లెక్స్ సినిమా థియేటర్లలోకి ప్రేక్షకులు తమవెంట తెచ్చుకున్న తాగునీరు తినుబండారాలు లోపలికి తీసుకువెళ్ళే అవకాశం కల్పించాలని ఇందుకు ఆటంకం లేకుండా బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రకటనలు చేయించాలని పౌర సంక్షేమ సంఘం కోరింది. పలు మల్టీప్లెక్స్ క్యాంటీన్స్‌లో అధిక ధరలు వెచ్చించి తాగునీరు, ఇతర అల్పాహారాలు కూల్ డ్రింక్స్ వంటివి హెచ్చు రేట్లకు వినియోగదారులు కొనుగోలు చేయాల్సి వస్తున్నదన్నారు. అమ్మకపు ఆహార రేట్ల పట్టిక అమలు చేయాలన్నారు. మార్చి 15 ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా 2 రైతుబజార్లు 6 మున్సిపల్ మార్కెట్లలో వినియోగదారులతో సంఘాల ఏర్పాటు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు యువకులకు తూనికలు కొలతల పట్ల అవగాహన శిబిరాలు నిర్వహించేందుకు కార్యనిర్వాహక కమిటీ ఏర్పాటు జరుగుతుందని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు తెలిపారు.

కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు మాజీ ఎమ్మెల్యే వర్మ శుక్రవారం పట్టణ శివారు తాటిపర్తి రోడ్డు సందలి గెస్ట్ హౌస్‌లో కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి ప్రభుత్వం నియమించిన పెరబత్తుల రాజశేఖరంకి మద్దతా తెలియజేయాలన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో సుమారుగా 7 వేల ఓటర్లు కలరని, ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వం నియమించిన అభ్యర్థికి ఓటు వేయాలని చెప్పి ప్రతి ఓటరును కలవాలని, బూత్ కన్వీనర్లకు ఓటర్ లిస్టుతో పాటు కరపత్రాలు అందజేయాలని తెలిపారు. బూత్ కన్వీనర్లు తమ క్లస్టర్లో ఓటర్ వెరిఫికేషన్ పూర్తి చేయాలనీ సూచించారు. ఈ సమావేశానికి ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, టీడీపీ జిల్లా ప్రెసిడెంట్ జ్యోతుల నవీన్, ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ ముఖ్య అతిథిలుగా హాజరు కాగా మండల పార్టీ ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇంచార్జిలు, ఎమ్మెల్సీ బూత్ కన్వీనర్స్ మరియు సమన్వయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

ది బెస్ట్ నర్సరీ మెన్‌గా పోలరాజుకు సత్కారం

విశాలాంధ్ర - కడియం : కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ వస్తున్న ఫల పుష్ప ప్రదర్శనలో అబ్బురపరిచే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేసినందుకు డా ఎం జగదీష్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, డిఎస్ రమేష్ ఐఎఎస్ డైరెక్టర్ అఫ్ హార్టికల్చర్ వారు బెస్ట్ నర్సరీ మెన్‌గా మల్లు పోలరాజుని సత్కరించారు. అదేవిధంగా మైసూర్ హార్టికల్చర్ సొసైటి ఆఫ్ కర్ణాటక నిర్వహించిన 217వ జాతీయ పల పుష్ప ప్రదర్శన సందర్భంగా బెంగుళూరు లాల్ బాగ్‌లో సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లు పొలరాజు ను హార్టికల్చర్ బోర్డు ఆఫ్ కర్ణాటక వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలందించిన వారికి అవార్డును ఇచ్చారు. అందులో భాగంగా లాల్ బాగ్ బొటానికల్ గార్డెన్‌కు పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సేవలందించినందుకు శివాంజనేయ నర్సరీ రైతు మల్లు పోలరాజును అవార్డుతో సత్కరించారు.

ఘనంగా బాలికల దినోత్సవం

విశాలాంధ్ర - గోపాలపురం: ప్రస్తుత సమాజంలో బాలికలు తగిన జాగ్రత్తలు పహిస్తూ తన భద్రతను కాపాడుకోవాలని సిడిపిఓ కే నాగలక్ష్మి తెలిపారు. జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించు కొని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని సిడిపిఓ అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ 12 ఏళ్ల వయసున్న బాలికలు తమ ప్రవర్తన నియమావళిలో జాగ్రత్తలు వహించి వ్యక్తిగత శుభ్రతతో పాటు మెరుగైన ఆరోగ్యాన్ని పెంపొందిం చుకునేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు సిడిపిఓ యు వి పద్మావతి సూపర్వైజర్లు జోగి రమణ, విజయ్ కుమారి అంగన్వాడీ కార్యకర్తలు హై స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర - కాకినాడ/గండేపల్లి : బాలికలకు విద్యార్థి దశలు ఉండే చట్టాలపై అవగాహన ఉండాలని దుర్గారాణి అన్నారు. జనవరి 24 జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా స్థానిక ఆనంద భారతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చైల్డ్ ఫండ్ ఇండియా అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి దుర్గారాణి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలని, విద్యార్థి లక్ష్యం వైపు మరల కూడదన్నారు. బాలికలు విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. తల్లిదండ్రులు బాలలపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని చూసించారు. అదేవిధంగా బాలలు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఎవరైనా ఆకతాయిలు బాలలను లైంగిక వేధింపులకు గురి చేసిన బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే చైల్డ్ లైన్ 1098 లేదా పోలీసు 112కి ఫోను చేసి సమాచారం అందించాలన్నారు. ఈ సంవత్సరం థీమ్ "ఉజ్వల భవిష్యత్ కోసం బాలికల సాధికారత" అనే నినాదంతో మన సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్నా లింగ ఆధారిత వివక్ష గురించి బాలికలకు అండగా ఉంటామని అమ్మాయిలకి 18 సం.లు నిండ కుండా బాల్య వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపియు సిబ్బంది దుర్గా భవాని, చైల్డ్ ఫండ్ ఇండియా సిబ్బంది స్వాతి, రత్నసుధ, ఉషా పాఠశాల ఉపాధ్యాయులు ఎస్‌వివల్ రాజు ఇంఛార్జి హెచ్ఎం అప్పన్నషా స్కూల్ బాలికలు పాల్గొన్నారు.

27 నుంచి జీ తెలుగులో ఎన్నాళ్లో వేచిన హృదయం

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : జీ తెలుగు మరో కొత్త సీరియల్తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచిన హృదయం జనవరి 27న ప్రారంభం కానుందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. బాధ్యతలు, బంధాలే ప్రధానంగా సాగే అందమైన ప్రేమకథ ఎన్నాళ్లో వేచిన హృదయం సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2:30 గంటలకు, మీ జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ త్రిపుర (తన్వియ) అనే ఒక స్కూల్ టీచర్, వ్యాపారవేత్త అయిన బాలకృష్ణ(చందుగౌడ) మధ్య సాగే కథతో రూపొందుతోందన్నారు. కారు ప్రమాదంతో మానసిక వైకల్యానికి గురైన బాలకృష్ణ ఆరోగ్యం బాగుపడేందుకు అతడిని రామాపురం తీసుకొస్తారన్నారు. కుటుంబ బాధ్యతలతో సాగుతున్న త్రిపుర జీవితం బాలతో ఎలా ముడిపడుతుంది? ఇద్దరి జీవితాల్లో వచ్చే సమస్యలేంటి? అనే విషయాలు తెలుసుకోవాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ని మిస్ కాకుండా చూసేయలన్నారు. చందుగౌడ, తన్వియ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, ముంతాజ్, లక్ష్మణ్, ఉమ, కౌశల్, ప్రసాద్, కరాటే కల్యాణి, విశ్వ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో సాగే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ మీరూ తప్పక వీక్షించాలన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ఆలమూరు : ఇటీవల మండలంలోని సంధిపూడి గ్రామానికి చెందిన ఖండవల్లి నాగేశ్వరరావు(47) అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ కుటుంబ సభ్యులకు గ్రామ జనసేన కార్యకర్తలు అండగా నిలిచారు. మృతుడు నాగేశ్వరరావుకు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. సరైన నివాసము లేక పేదరికంలో జీవిస్తున్నారు. ఆ కుటుంబ సభ్యులకు జనసేన కార్యకర్తల సహకారంతో సమకూర్చిన రూ. 27500ల ఆర్థిక సాయాన్ని గ్రామ సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు, ఎంపిటిసి సభ్యులు తోలేటి సంతోషి అంజిబాబు ఆధ్వర్యంలో అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలలో ప్రతి ఒక్కరం పనిచేస్తున్నామన్నారు. కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ అండగా ఉంటుందని, ఆర్థిక సాయం అందించడానికి ముందుకు వచ్చిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రికెట్‌కి విద్యార్థిని ఎంపిక



విశాలాంధ్ర - చాగల్లు: రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థిని గీత ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని చాగల్లు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మోహన్‌కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా కోచ్ మునీశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రికెట్ బాలికల పోటీలలో పథకం సాధించడం జరిగిందని, 29న ఉదయపూర్‌లో జరుగుతున్న జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. చదువుకోవడమే కాకుండా ఇలాంటి క్రీడా పోటీలలో ప్రోత్సహించాలని పలువురు దాతలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఘనత సాధించిన గీతను స్కూల్ సిబ్బంది, స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - రాజోలు : మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని చింతలపల్లి గ్రామ సర్పంచ్ మట్టా ప్రసన్న కుమారి సురేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని చింతలపల్లి గ్రామంలో రాజోలు ఐసీడీఎస్ సీడీపీఓ వైడికె రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఉన్న లింగ వివక్షతను రూపుమాపాలని, బాల్యవివాహాలు రూపుమాపాలని, బాలికలు అన్ని రంగాల్లోను ముందుండాలన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ఈకార్యక్రమంలో సూపర్ వైజర్లు బాల త్రిపుర సుందరి, హైమావతి, సరోజిని, ప్రసన్న రాణి, అంగన్వాడీ కార్యర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే రాజోలు ప్రభుత్వ డిగ్రీ

కళాశాలలో మహిళా సాధికారిత కోఆర్డినేటర్ పి శైలజ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా పి సాయి బాబు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినులకు మహిళా చట్టాలు, హక్కుల పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మనాభం, అధ్యాపకులు అశ్విని, సరిత, కళాశాల పిఆర్ఓ నల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - కడియం : ఆడపిల్లలు అన్ని రంగాలలోనూ ప్రతిభ కనపరచాలని ఎవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి సత్యనారాయణ అన్నారు. కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు టి సత్యనారాయణ మాట్లాడుతూ ఆడపిల్లలు భయాన్ని విడిచిపెట్టి అన్ని రంగాల్లోనూ మగవారితో పోటీపడాలన్నారు. ఉపాధ్యాయులు గొల్లపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బాల్య వివాహాల్లో దేశంలో ఐదో స్థానంలో ఉందని, ఆడపిల్లలు చదువులో ముందున్నప్పుడు తల్లిదండ్రులు చదివిస్తారని, తద్వారా వివక్షత తగ్గుతుందన్నారు. అంగన్వాడీ టీచర్ సుజాత మాట్లాడుతూ నేడు సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న అనేక విషయాలను గుర్తు చేశారు. ఉపాధ్యాయురాలు సువర్ణవేణి చదువులో ఆడపిల్లలే ముందున్నారనే విషయాన్ని గుర్తు చేశారు. తొమ్మిదో తరగతి విద్యార్థిని వంగ హారిక ఉపన్యాసం అందర్నీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీ విజేతలకు బహుమతుల ప్రదానం

విశాలాంధ్ర - ప్రతిపాడు : ధర్మవరంలో ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్ విజేతలకు ఓమ్మంగి టీంను అభినందించి ప్రథమ బహుమతి గోల్డ్ మెడల్, షీల్డ్, రూ. 10000లు నగదు, రెండో విజేతగా ధర్మవరం టీంకు బహుమతిగా సిల్వర్ మెడల్, షీల్డ్, రూ. 7000లు, మూడవ విజేతగా గజ్జనపూడి టీంకు బహుమతిగా బ్రౌన్ మెడల్, షీల్డ్ రూ.5000 లు, బెస్ట్ రైడర్ ఓమ్మంగి నరేష్, బెస్ట్ డిఫెండర్ ధర్మవరం సాయి, బెస్ట్ ఆల్ రౌండర్ ధర్మవరం కొల్లుబోయిన విష్ణు స్పెషల్ షీల్డ్ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సీపీ నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు చేతుల మీదుగా అందజేశారు. అలాగే రెండు, మూడు ప్రైజ్ పల్ల రాజు బాబు, మొదటి ప్రైజ్, మెడల్స్, మూడు స్థానాల షీల్డ్ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ రూపంలో ముదునూరి మురళీ రాజు స్పాన్సర్ అందజేశారు. ఈ

కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత క్రీడా రంగాల్లో ఉత్తీర్ణత సాధించాలని, మన క్రీడలు ఉన్నత స్థాయికి తీసుకెళ్తూ యువత ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షిస్తూ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నం దుకు ఎంత సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు, జువ్వల బాబులు నానీపల్లి చంటి, వైస్ సర్పంచ్ బొల్లు చిట్టిబాబు, కోలా తాతబాబు, జువ్వల దొరబాబు , బొల్లు నాగేశ్వరరావు, బొల్లు రాజబాబు, కోన బాబ్జి, నల్లా వెంకటేష్, బొల్లు సత్తిలు, బొల్లు చిన్నబాబ్జి, కిల్లడి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డ్రైవర్స్ డే

విశాలాంధ్ర- కొవ్వూరు : ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడంలో డ్రైవర్ అభినందనీయుడని కొవ్వూరు ఆర్టీసీ డిపో మేనేజర్ వై వి వి ఎన్ కుమార్ అన్నారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్యారేజ్ నందు డ్రైవర్స్ డే దినోత్సవం సందర్భంగా ఆర్టీసీ డ్రైవర్లకు రాజమండ్రి బృందావన్ ఈ వెంట్స్ వారి సహకారంతో ప్లాస్కులను, పువ్వులను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ప్రయాణంలో డ్రైవర్ ప్రాముఖ్యత కీలకమైనదని, ఎటువంటి ఒత్తిడిలకు గురికాకుండా ప్రయాణికుల క్షేమమే లక్ష్యంగా డ్రైవర్ పనిచేయాలన్నారు, మద్యం, మత్తుపదార్థాలు లాంటి దురలవాట్లను దూరంగా పెట్టి ప్రయాణికులను వారి గమ్యాలకు సురక్షితంగా చేర్చడంలో డ్రైవర్ బాధ్యత కలిగి ఉంటారని అటువంటి డ్రైవర్లను అభినందించుకోవడం ఎంతో సంతోషిదా యకమన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి బృందావన్ ఈవెంట్స్ ఆర్గనైజర్ భాను ప్రకాష్, మెకానికల్ సూపర్వైజర్ సునయన, అసిస్టెంట్ మెకానికల్ సూపర్వైజర్ ఎస్.కె మౌలాలి, ఆర్టీసీ డ్రైవర్లు గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - కరప : రాష్ట్ర ప్రభుత్వం రోడ్లను అభివృద్ధి చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని అందులో భాగంగా కరప మండలం అరట్లకట్ట గ్రామం నుంచి కొవ్వూరుకు తారు రోడ్డును వేసేందుకు అధికారులు రోడ్డు పనులకు సిద్ధం చేయడంతో అరట్లకట్ట గ్రామ సర్పంచ్ గోపి సత్యవేణి గణేష్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ రోడ్డు వలన రైతులకు, ప్రయాణికులకు కాకినాడ దూరం తగ్గుతుందని వారు పేర్కొన్నారు.

IN THE COURT OF THE II ND ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE (MACT) AMALAPURAM : EAST GODAVARI DISTRICT
M.V.O.P.NO. 94/2024
Between:
Penke Satish Kumar - Petitioner
And
Telagareddy Durga Prasad and others - Respondents
Notice to Respondent:
R2.: Devaguptapu Venkateswara Rao, S/o Subbarao, Age not known, D. No: 2-250/2, Kummari Gudem, Atreyapuram, E. G. Dt., Pin 533 235 (Owner of Eicher Van bearing Regd. No: AP 16 TB 3033)
In the above M.V.O.P N.O. 94/2024 the 2nd respondent hearing date stand posted to 17.02.2025 at 10.30 AM before the 2nd additional district and sessions Judge Amalapuram, E. G. Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.
Hearing date: 17.02.2025
N.RAJASEKHAR, ADVOCATE
AMALAPURAM
E.G.Dt., A.P., Cell: 9849193665
Amalapuram Dt.10.01.2025

IN THE COURT OF THE II ND ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE (MACT) AMALAPURAM : EAST GODAVARI DISTRICT
M.V.O.P.NO. 76/2024
Between:
Pugaku Veera Babu - Petitioner
And
Kannedi Neeladri and others - Respondents
Notice to Respondent:
R2.: Penmesta Srinivasa Raju, S/o Venkatapathi Raju, Hindu, Age 38 years, D.No. 5-113, I.Polavaram Village, I. Polavaram Mandal, E. G. Dt., Pin 533 220 (Owner of Tata Indica Car bearing Regd. No: AP 31 BJ 1858).
3.: Nuna Mahalakshmi, W/o. Not Known, Hindu, Age not known, D.No. 20272, Thillakuppa Village, I. Polavaram Mandal, E. G. Dt., Pin 533 220 (Insured of Tata Indica Car bearing Regd. No: AP 31 BJ 1858)
In the above M.V.O.P N.O. 76/2024 the 2nd & 3rd respondents hearing date stand posted to 20.02.2025 at 10.30 AM before the 2nd additional district and sessions Judge Amalapuram, E. G. Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.
Hearing date: 20.02.2025
N.RAJASEKHAR, ADVOCATE
AMALAPURAM
E.G.Dt., A.P., Cell: 9849193665
Amalapuram Dt.10.01.2025

నిందితుడికి జీవితఖైదు

విశాలాంధ్ర - రాజానగరం : ఒక వ్యక్తిని హత్య చేయడంతో పాటు మరో వ్యక్తిని గాయపరిచిన కేసులో నేరం రుజువు కావడంతో తన్నీరు రాంబాబు అనే వ్యక్తికి జీవితఖైదు జైలు శిక్షతో పాటు ఐదు వేలు జరిమానాన్ని విధించారు. ఈ ఘటనకు సంబంధించిన రాజానగరం పోలీసులు పత్రిక ప్రకటనకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మనోహర్ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని రాధేయపాలెం గ్రామానికి చెందిన తన్నీరు రాంబాబు అనే వ్యక్తి కొప్పిరెడ్డి వెంకన్నను హత్య చేసి, తన్నీరు వెంకన్నబాబును గాయపరిచినట్లు 2020లో అప్పటి ఎస్ఐ నాగబాబు కేసు నమోదు చేయగా, అప్పటి సీఐ ఎంవీ సుభాష్ దర్యాప్తు చేసినట్లు చెప్పారు. దీంతో ఆ నేరం రుజువు కావడంతో రాజమహేంద్రవరం 5వ అదనపు సెషన్స్ జడ్జి కోర్టులో విచారణ జరిగిందన్నారు. సాక్షుల విచారణ అనంతరం జడ్జి డబ్బిరి విజయ్ గౌతం ముద్దాయి పై నేరం రుజువు కావడంతో జీవితఖైదు జైలు శిక్ష, ఐదు వేలు జరిమానా విధించినట్లు చెప్పారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అప్పటి అదనపు పిపి శంభు ప్రసాద్, పిపి లక్ష్మణ్ నాయక్ బలమైన వాదనలు వినిపించడం జరిగిందన్నారు. రాజానగరం సిఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్ పర్యవేక్షణలో కోర్ట్ కానిస్టేబుల్ దుర్గా ప్రసాద్ సాక్షులు ను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు.

జాతీయ బాలిక దినోత్సవం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం గౌరీపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల జిల్లా పరిషత్తు హైస్కూలులో జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గౌరీపట్నం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఏ శ్రీకృష్ణుడు మాట్లాడుతూ నేటి బాలికలే రేపటి దేశ భవిష్యత్తుకు శక్తి స్వరూపులని అన్నారు బాలికలు భవిష్యత్తులో డాక్టర్లు ఇంజనీర్లు లాయర్లుగా రాజకీయ నాయకులుగా వివిధ వృత్తులలో స్థిరపడాలని ఆకాంక్షించారు మానసిక శారీరకంగా బాలికలు దృఢంగా ఉండాలని ఆయన సూచించారు బాలికలు ఆహార అలవాట్లను సక్రమంగా ఉండేలా పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు ఆరోగ్య శాఖ ఇచ్చిన ఐరన్ టాబ్లెట్లు ప్రతిరోజు పాలు గుడ్లు తాజా పండ్లు కూరగాయలు తీసుకోవాలని అన్నారు ముఖ్యంగా బాలికలు శారీరిక వ్యాయామం చేస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఎమ్మెల్యే హెచ్ పి స్కూల్ సిబ్బంది ఆశా కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్ పాత్ర కీలకం

విశాలాంధ్ర -కొవ్వూరు : వాహనాలు నడిపే సమయంలో ఏకాగ్రతతో ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడంలో బాధ్యత కలిగిన వ్యక్తి డ్రైవర్ అని కొవ్వూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి శివప్రసాద్ తెలిపారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని హోలీ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు డ్రైవర్స్ డేను ఘనంగా నిర్వహించారు. నిత్యం స్కూలుకు విద్యార్థులను తరలించే ఆటో డ్రైవర్లను సత్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ డ్రైవర్ వృత్తి ఎంతో ప్రాముఖ్యమైనదని, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో బాధ్యతను కలిగి చాకచక్యంతో వాహనాలను నడుపుతూ, ప్రయాణికులకు రక్షణగా నిలుస్తారని, అన్నారు. వాహనాలు నడిపే సమయంలో డ్రైవర్లు మద్యం సేవించరాదని, వృత్తిని దైవంగా భావించి తోటి వారికి ఆదర్శప్రాయంగా నిలవాన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు హోలీ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ నెల్సన్ ఆంటోనీ, ఆటో యూనియన్ సభ్యులు గొర్రెల యర్రన్న, పాలంగి రాజు, అనిమిల్లి మంగరాజు, బండ ప్రసాద్, కోటాని కృష్ణ, బిక్కవోలు బోసిబాబు, ఖండవల్లి రాజేంద్ర, మహమ్మద్ సయ్యద్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక ప్రదేశంగా కందుకూరి గృహం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : కందుకూరి వీరేశలింగం జన్మ గృహం, చారిత్రక జ్ఞాపకాలు, భవిష్యత్ తరాలకు అందించటానికి అనువుగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అభివృద్ధి చేయాలని కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. స్థానిక వంకాయల వారి వీధిలో ఉన్న సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జన్మ గృహాన్ని మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్, ఆర్కియాలజీ సహాయ సంచాలకులు తిమ్మరాజు, కార్పొరేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ చారిత్రక నేపథ్యం, వారసత్వ సంపద కలిగిన కందుకూరి వీరేశలింగం పంతులు జన్మ గృహాన్ని అభివృద్ధి చేసి, సందర్శకులను ఆకట్టుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ వివరాలు తెలియ చేస్తూ, పురావస్తు శాఖ, రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులతో చారిత్రక ఆధారాలు దెబ్బతినకుండా కాపాడుతూ, భవిష్యత్తు తరాలకు అందించటానికి అనువుగా ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్, ఆర్కియాలజీ సహాయ సంచాలకులు తిమ్మరాజు, ఆర్‌ఎమ్ సిఎస్‌ఈ జి. పాండురంగారావు, ఆర్‌ఎమ్‌సి ఈఈ ఆలీ, ఈఈ మాధవి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి :మంత్రి సుభాష్

విశాలాంధ్ర - రాజోలు : హిందూ దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శుక్రవారం మండలంలోని కూనవరం గ్రామంలో శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పునఃప్రారంభోత్సవం చేశారు. ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న ఆలయ నిర్మాణానికి ఒక రైతు అడ్డంకులు సృష్టించడంతో గ్రామ ప్రజలు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకు వెళ్ళారు. మంత్రి చొరవతో సంభందిత అధికారులు ఆలయం నిర్మించుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన ఆర్డరు కాపీలను మంత్రి సుభాష్, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ చేతులు మీదుగా కూనవరం సర్పంచ్ అచ్చెన్నాయుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, పీపీసీ కేతా శ్రీనివాస్,వైస్ ఎంపీపీ ఇంటిపల్లి అనందరాజు, కూనవరం ఉప సర్పంచ్ చెల్లింగి శ్రీను, రాజోలు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పినిశెట్టి బుజ్జి, తహసీల్దార్ ప్రసాద్, దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక వికాసానికి దోహదం

హేలాపురి బాలోత్సవంలో జేసీ

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : విద్యార్థుల మానసిక, శారీరక ఎదుగుదలకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి చెప్పారు. పాఠశాలల్లో కేవలం మార్కులపైనే దృష్టి సారించకుండా పిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హేలాపురి బాలోత్సవం 5వ పిల్లల సంబరాలు వట్లూరులోని సిద్ధార్థ క్వెస్ట్ స్కూల్లో శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ముందుగా ఎన్సిసి లెఫ్టినెంట్ కల్నల్ రిబేష్ సింగ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. బాలోత్సవం జెండాను ఉష గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత ఉష బాలకృష్ణ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రారంభ సభకు బాలోత్సవం ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ గోపి మూర్తి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి హాజరయ్యారు. జెసి ధాత్రిరెడ్డి మాట్లాడుతూ పిల్లల మీద చదువు ఒత్తిడి మాత్రమే పెడితే సరిపోదని, 10వ తరగతిలో నూటికి నూరు మార్కులు వచ్చినా జీవితంలో పైకి వస్తామనే గ్యారెంటీ లేదని అన్నారు. అదే చిన్నప్పటి నుంచి పిల్లలకు దేనిలో అభిరుచి ఉందో దానిపైన ఎక్కువ శ్రద్ధ చూపిస్తే వారు జీవితంలో మంచి స్థానానికి రావడానికి ఆస్కారం ఉందన్నారు. ఎమ్మెల్సీ గోపి మూర్తి మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పటినుంచి ఒక శాస్త్రీయ దృక్పథం అలవాటు చేస్తే దేశానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దబడతారన్నారు. అనంతరం అతిథులు సిఆర్ రెడ్డి కళాశాల జనరల్ సెక్రెటరీ మాగంటి ప్రసాద్, నెక్స్‌జన్ సంస్థ ఎండి అడుసుమల్లి వెంకట సుబ్రహ్మణ్యం, నాగ హనుమాన్ సంస్థ డైరెక్టర్ పి భాస్కర్, బాలోత్సవం ఆహ్వాన సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి గుడిపాటి నరసింహారావు మాట్లాడుతూ ఐదవ పిల్లల సంబరాలకు 170 స్కూల్స్ నుంచి సుమారు 10,000 మంది నమోదు చేసుకున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో సిద్ధార్థ స్కూల్ డైరెక్టర్ కోనేరు సురేష్ బాబు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్ రవికుమార్, బాలోత్సవం నిర్వాహక కమిటీ అధ్యక్షులు అడుసుమల్లి నిర్మల, శ్రీశ్రీ విద్యా సంస్థల అధినేత ఎంబిఎస్.శర్మ, కల్చరల్ ఈవెంట్ కోఆర్డినేటర్ టీ.మంగరాజు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ముస్తఫా అలీ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు కలెక్టర్ సత్కారం

విశాలాంధ్ర - కాకినాడ : ఈనెల 17 నుంచి నుంచి 21 వరకు గుల్మార్గ్ జమ్మూ కాశ్మీర్ వద్ద జరిగిన జాతీయ నాలుగవ ఐస్ కర్లింగ్ పోటీల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులను కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి సత్కరించారు. కాకినాడకు చెందిన ఎస్ శేష రిషిత్ రెడ్డి, బి నాగేంద్ర ఠాగూర్, కె షణ్ముఖ, చైతన్య, హర్ష సబ్ జూనియర్ పోటీల్లో బంగారు పతకం సాధించగా, మిక్స్ టీంలో బి దేదీప్య, అలాగే మిక్స్యుబుల్స్‌లో రజిత పథకం పొందింది. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ అధికారి బి తేజశ్రీ, కోచ్ హరికృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి రామమోహన్‌రావుకు మద్దతుగా గ్రాడ్యుయేట్లు ప్రచారం

విశాలాంధ్ర - కాకినాడ : తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి బండారు రామమోహన్ రావుకు మద్దతుగా నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు ముమ్మర ప్రచారం చేస్తున్నారు. తమ ప్రచారంలో భాగంగా జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో మరియు ఆయా మండలాల్లో పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, బార్ కౌన్సిల్‌ను సందర్శించి గ్రాడ్యుయేట్లను ఓటు కొరకు అభ్యర్థించారు. గత రెండు దశాబ్దాలుగా విద్యార్థులు, నిరుద్యోగ గ్రాడ్యుయేట్ల సమస్యలపై బండారు రామమోహన్ రావు మరియు అతని మిత్ర బృందం చేసిన ఉద్యమాలు గురించి వివరించారు. ముఖ్యంగా కోనసీమలో పోటీ, ప్రవేశ తదితర పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయించిన ఘనత వారిదేనని తెలియజేశారు ఇపుడు పోటీ చేయనున్న అభ్యర్థుల్లో గతంలో నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు తరుపున పోరాడింది ఏమి లేదని వివరించారు. మొదటి ప్రాధాన్యత ఓటు బండారు రామమోహన్ రావుకు వేసి గెలిపించవలసిందిగా కోరారు. అధ్యాపక బృందం నేత పలివెల రవిబాబు ఆధ్వర్యంలో నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు బృందం సభ్యులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ఎదుట తాలి బచావో

విశాలాంధ్ర - అమలాపురం : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిలరెడ్డి పిలుపుమేరకు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన సిక్స్ ప్యాక్ ఇప్పటి వరకు అమలు చేయనందున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని నిలదీయాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు అమలాపురం కలెక్టర్ ఆఫీస్ వద్ద ప్లేటు, స్పూన్ చేతపట్టి పెద్ద శబ్దంతో నిద్రలో ఉన్న కూటమి ప్రభుత్వమును మేలుకొల్పేందుకు తాలి బాజావో కార్యక్రమం జరుగును. జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాల కో ఆర్డినేటర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరూ అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమంను జయప్రదం చేయవలసిందిగా డిసిసి అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు, పిలుపు నిచ్చారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం స్థానిక ఆనంద భారతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు చైల్డ్ ఫండ్ ఇండియా అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి దుర్గారాణి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలని, విద్యార్థి లక్ష్యం వైపు మరల కూడదని తెలియజేసారు. బాలికలు విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. అదేవిధంగా బాలలు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. బాలికా దినోత్సవం సందర్భంగా బాలికలకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిపియు సిబ్బంది దుర్గా భవాని, చైల్డ్ ఫండ్ ఇండియా సిబ్బంది స్వాతి, రత్నసుధ, ఉషా పాఠశాల ఉపాధ్యాయులు ఎస్‌వివిఎల్ రాజు, ఇంఛార్జి హెచ్ఎం అప్పన్నదొర స్కూల్ బాలికలు పాల్గొన్నారు.

ఆడపిల్ల పరిరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర - ఏలేశ్వరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ బాలిక దినోత్సవంను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సునీత అధ్యక్షత వహించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారని అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారన్నారు. అనంతరం ఏలేశ్వరం పట్టణ పురవీధుల గుండా విద్యార్థులందరూ ర్యాలీని నిర్వహించి స్లోగన్స్ ఇస్తూ బాలాజీ చౌక్ వద్ద మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా ప్రయాగమూర్తి ప్రగడ, అధ్యాపకులు వి రామరావు, క సురేశ్, శివప్రసాద్, వీరభద్ర రావు, ఎస్కే మదీనా, లక్ష్మి, కె బంగార్రాజు, మేరి రోసిలిన, పుష్పాశ్రీ పాల్గొన్నారు.

రామచంద్రమోహన్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ దేవస్థానం నూతన దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్‌గా రామచంద్ర మోహన్ బాధ్యతల స్వీకరణ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు కమిషనర్ కలిసి స్వామి చిత్రం పటం అందచేశారు. అదేవిధంగా వాడపల్లి కార్యనిర్వహణధికారి అభినందనలు తెలిపారు.